

- రూ.3 వేల కోట్లతో అతిపెద్ద పర్యాటక కేంద్రం
- తుది మెరుగుల్లో ఎన్టీఆర్ స్మారకం డీపీఆర్


రాజధానిలో.. ఠీవీగా ఎన్టీఆర్

(మంగళగిరి, ఆంధ్రజ్యోతి)

రాజధాని అమరావతిలో నీరుకొండపై ఎన్టీఆర్ విగ్రహాన్ని నిర్మించాలని గత టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. పదేళ్లనాటి ఈ కలను సాకారం చేయాలని ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదలగా ఉన్నారు. దీనికి సంబంధించి డీపీఆర్ కూడా దాదాపు సిద్ధమైంది. గత మేలో షెలాడి అసోసియేట్స్ అనే కంపెనీకి డీపీఆర్ తయారీ బాధ్యతలను ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కార్పొరేషన్ అప్పగించింది. కాగా ఈ కంపెనీ రూపొందించిన విగ్రహ నమూనాలను ఇటీవల చంద్రబాబు పరిశీలించారు. రాజధాని పరిధిలోని నీరుకొండ 169 ఎకరాల్లో విస్తరించి సుమారు 300 అడుగుల ఎత్తులో ఉంటుంది. ఈ కొండ శిఖరంపైన సుమారు 14 ఎకరాలను చదును చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అనువుగా తయారుచేయనున్నారు. ఇక్కడ ముందుగా వంద అడుగుల ఎత్తులో బేస్ నిర్మాణాన్ని చేపట్టి దానిపై మరో 200 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు. అపుడు కొండ పీఠభాగం నుంచి మొత్తం ఎత్తు ఆరొందల అడుగులుగా ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు. ప్రభుత్వం నిర్మించనున్న గవర్నమెంట్ కాంప్లెక్సులో ఓ చివర నుంచి సీఎం నివాసం, రాజ్‌భవన్, సెక్రటేరియేట్, అసెంబ్లీ భవనాలు రానుండగా అదే వరుసలో ఇటు చివరన నీరుకొండ శిఖరంపై ఎన్టీఆర్ విగ్రహం వస్తుంది. మొత్తంగా చూస్తే కొండపై నుంచి ఎన్టీఆర్ విగ్రహం ఉత్తరాభిముఖంగా ఉండి రాజధాని మొత్తాన్ని చూస్తున్నట్టుగా దృశ్యభావన కలుగుతుంది.

ప్రాజెక్టుపై సమగ్ర అధ్యయనం

ఎన్టీఆర్ మెమోరియల్ ప్రాజెక్టును సాదాసీదాగా కాకుండా నిర్వహణ భారం కానివిధంగా ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. విజయవాడ స్వరాజ్ మైదాన్‌లో గత వైసీపీ ప్రభుత్వం నిర్మించిన డాక్టర్ అంబేద్కర్ మెమోరియల్ ప్రాజెక్టు అసంపూర్ణంగా ఉండి విజయవాడ నగరపాలకసంస్థకు నిర్వహణభారంగా మారింది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎన్టీఆర్ ప్రాజెక్టును సమగ్రంగా చేపట్టి భవిష్యత్తులో ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తకుండా పర్యాటక, వాణిజ్య పరమైన అంశాలను కూడా జోడిస్తున్నారు. ఆ దిశగా ఇప్పటికే విజయవంతంగా, పర్యాటకులను ఆకట్టుకునేలా (మిగతా 6లో)


ఎన్టీఆర్ విగ్రహ ఆకృతులను పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు (పాతచిత్రం)

స్టాచ్యూ ఆఫ్ యూనిటీ స్ఫూర్తిగా...

గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో స్టాచ్యూ ఆఫ్ యూనిటీ (సర్దార్ వల్లభాయ్‌పటేల్) విగ్రహ నమూనాను స్ఫూర్తిగా తీసుకుని నీరుకొండపై ఎన్టీఆర్ మెమోరియల్ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని గతంలో రూ.450 కోట్లతో వంద అడుగుల ఎత్తులో నిర్మించాలని భావించింది. అయితే అమరావతిలో ఈ ప్రాజెక్టు అత్యున్నతంగా ఉండాల న్న ఆలోచనతో విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఎన్టీఆర్ విగ్రహాన్ని సుమారు 600 అడుగుల ఎత్తులో నిర్మించేలా డిజైన్‌లో మార్పు చేశారు.


నీరుకొండపై ఎన్టీఆర్ విగ్రహం నమూనా

రాజధానిలో స్వర్గీయ నందమూరి తారక రామారావు నిలువెత్తు విగ్రహం ఠీవీగా ఉండనున్నది. అమరావతి ఖ్యాతిని.. విశిష్టతను పెంచేరీతిగా.. తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచం నలుదిశలా చాటేలా.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ స్మారక ప్రాజెక్టును చేపట్టేందుకు రంగం సిద్ధం చేసింది. ఎన్టీఆర్ మెమోరియల్ ప్రాజెక్టు పేరుతో రాజధాని అమరావతిలోని నీరుకొండపై దేశంలోనే అత్యంత పెద్దదైన ఎన్టీఆర్ భారీ విగ్రహాన్ని నెలకొల్పనున్నది. రూ.3 వేల కోట్లతో దీనిని నభూతో నభవిష్యత్ అన్నచందంగా పెద్దఎత్తున అభివృద్ధి చేయనున్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా ఎన్టీఆర్ విగ్రహం నీరుకొండ కొండపై చాలా ఠీవిగా నిలబడనుంది. రాజధాని పరిధిలో శాఖమూరు సెంట్రల్‌పార్కు, రివర్ ఫ్రంట్, ఎన్టీఆర్ మెమోరియల్ ప్రాజెక్టులు పర్యాటకులను ఆకట్టుకునే విధంగా నిర్మిస్తున్నారు.



మంగళగౌరీదేవిగా బాలచాముండిక

అమరావతి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా దసరా ఉత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో ఏడో రోజు ఆదివారం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అమరావతిలోని బాలచాముండికా సమేత అమరేశ్వరాలయంలో అమ్మవారిని మంగళగౌరీదేవిగా అలంకరించారు. అర్చకులు అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు, చండీహోమం నిర్వహించారు. అమ్మవారిని దర్శించిన భక్తులకు ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సోమవారం మూలా నక్షత్రం పురస్కరించుకుని బాలచాముండికా అమ్మవారితో పాటు పలు ఆలయాలలో సరస్వతీదేవిగా అలంకరించి పూజలు నిర్వహించనున్నారు.

దసరాకు ఆరు ప్రత్యేక రైళ్లు | వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురి మృతి | చదరంగంలో ప్రతి క్షణం విలువైనదే! -కోనేరు హంపి
6

నీటి పథకాలకు నిధులేవీ?

- రూ.15 కోట్లు విడుదల చేయని జడ్పీ
- 49 సీపీడబ్ల్యూ పథకాల పరిధిలో నీటి ఇక్కట్లు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి):

తాగు నీటి పథకాల నిర్వహణకు నిధుల కొరత వెంటాడుతోంది. జిల్లాలోని సీపీడబ్ల్యూ పథకం కింద నీటి పథకాలను నిర్వహణకు నిధులు విడుదల చేయడంలో జిల్లా పరిషత్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. నిధులు విడుదల చేయాలని కోరుతున్నా జడ్పీ పాలకవర్గం, అధికారులు స్పందించడం లేదు. జిల్లాకు సంబంధించి జడ్పీ నుంచి రూ.15 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. నిధుల లేమిలో నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతుండటంతో నీటి కష్టాలను పల్లెవాసులు ఎదుర్కొంటున్నారు.


ఓవర్ హెడ్ ట్యాంక్

గ్రామాల్లో తాగు నీటి పథకాల ను రెండు విభాగాలుగా విభజిస్తారు. సమగ్ర రక్షిత నీటి సరఫరా (సీపీడబ్ల్యూ) కొన్ని గ్రామాలకు కలిసి ఒక నీటి పథకాన్ని ఏర్పాటు చేస్తారు. మరో రకం నీటి పథకాలు ఒక గ్రామానికే పరిమితమై ఉంటాయి. ఈ పథకాలను పంచాయతీలు నిర్వహిస్తాయి. సీపీడబ్ల్యూ పథకాలకు విద్యుత్ చార్జీలు, రోజు నీటి విడుదల చేసే సిబ్బంది, వినియోగ వస్తువులు అంటే నీటి శుద్ధి కోసం పటిక, క్లోరిన్ గ్యాస్, బ్లీచింగ్ పౌడర్ వంటివి.. సాధారణ మరమ్మతులకు జిల్లా పరిషత్ నుంచి నిధులు విడుదల చేయాల్సి ఉంది. ఆర్థిక సంఘం నిధుల నుంచి నీటి పథకాలకు జడ్పీ నిధులు విడుదల చేయాలి. నెలల తరబడి నిధులు విడుదల చేయడం లేదు. నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నా వాటిని పరిష్కరించే పరిస్థితులు లేవు. జిల్లాలోని అనేక గ్రామాల ప్రజలు తాగు నీటి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లాకు నిధులు విడుదల చేసి.. తాగు నీటి సమస్యలు పరిష్కరించే దిశగా జిల్లా పరిషత్ పాలకవర్గం, అధికారులు స్పందించాలి.

చరిత్రను భావితరాలకు అందించాలి

- పల్నాడుకు గుర్తుగా అనుగురాజు
- విగ్రహావిష్కరణ సభలో మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే యరపతినేని, కొండయ్య, జంగా


అనుగురాజు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యేలు యరపతినేని, కొండయ్య యాదవ్, జంగా కృష్ణమూర్తి తదితరులు

పిడుగురాళ్ల, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): భావితరాలకు చరిత్ర గుర్తుండేలా చేయడంతో పాటు దానిని కాపాడుతూ అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఆదివారం పిడుగు రాళ్లలో అనుగురాజు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ అఖం డ పల్నాడు చరిత్రను భావితరాలకు గుర్తుండేలా అనుగు రాజుయాదవ్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అభినంద నీయమ న్నారు. అనుగురాజు వద్ద మంత్రులుగా పనిచేసిన బ్రహ్మ నాయుడు, నాగమ్మ గురించే చరిత్రకారులు రాశారే కానీ అనుగురాజుయాదవ్ గురించి ప్రస్తావించ లేదన్నారు. అను గురాజు ఒక దళితుడ్ని సైన్యాధ్యక్షుడిగా చేసిన విష యాన్ని చరిత్రకారులు మరిచారన్నారు. కొందరు చరిత్రకా రులు వక్రీకరణ బుద్ధితో కొందరినే వెలుగులోకి తీసుకురావ డం బాధాకరమన్నారు. తండ్రి ఆస్తిలో వాటా అడిగే హక్కు ఉన్నట్లుగా మనకు, దేశానికి దక్కాల్సిన అభివృద్ధిపై ప్రశ్నించే వరకు ఎదగాలన్నారు. పరిశ్రమల పేరుతో వేల కోట్లు అప్పులిచ్చి ఎగ్గొట్టినా ఏమీ చేయని బ్యాంకర్లు ఒక్క గొర్రె కోసం రుణాలిచ్చేందుకు సవాలక్ష కొర్రీలు వేస్తున్నారని విమర్శించారు. ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేసేందుకు చంద్రబాబు కృషి చేస్తుంటే ప్రతిపక్షాలు వ్యంగ్యంగా మాట్లాడుతున్నాయన్నారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా 800 ఏళ్ల క్రితమే సహపంక్తి భోజనం ఏర్పాటు చేసిన ఘనత పల్నాటిదన్నారు. రాక్షస పాలన నుంచి రామరాజ్యంగా పల్నాడు వెలుగొందుతుందన్నారు. చీరాల ఎమ్మెల్యే కొండయ్య యాదవ్ మాట్లాడుతూ అధికారం కోసం కాదు.. ప్రజాసేవకే మేము సైతం అంటూ ముందుకు రావాలన్నారు. టీటీడీ బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం వందల సంవత్సరాల క్రితమే బ్రహ్మనాయుడు, నాగమ్మ, అనుగురాజుయాదవ్‌లు కృషి చేశారన్నారు. పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీయాదవ్, రాష్ట్ర యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ గోళ్ల నరసింహలుయాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బీసీ సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేవీ సుబ్బారావు, ఏఎంసీ చైర్మన్లు రాజబోయిన మధుయాదవ్, వీరస్వామి, డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, మాగంటి సుధాకర్‌యాదవ్, మేకల సాంబశివరావు, జంగా వెంకటకోటయ్య, మీసాల మురళీకృష్ణ, గోళ్ల సురేష్, మద్దుల వెంకట కోటయ్య, పూజల వెంకట కోటయ్య, పిల్లి చెన్నారావు, పాండురంగ శ్రీను, గండికోట వెంకటేశ్వర్లు, మేకల రాంబాబు, ఆవుల జనార్ధన్, కొక్కెర కొండలు, అప్పారావు, కొర్రకూటి శ్రీనివాసరావు, తుల్లిబిల్లి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

వృథా..రాజీవ్ స్వగృహ!

- నిరుపయోగంగా 252 ఫ్లాట్లు
- వసతులకు నిధుల లేమితో.. దూరం
- కలెక్టర్ కృతికా శుక్లా దృష్టి సారించేనా?

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

నరసరావుపేటలోని కలెక్టరేట్‌కు సమీపంలో రూ.25 కోట్లు వెచ్చించి నిర్మించిన రాజీవ్ స్వగృహ బహుళ అంతస్తుల భవనాలు శిథిలావస్థకు చేరుకుంటు న్నాయి. ఎస్పీ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న భవనాలను మందుబాబులు అడ్డగా మార్చుకు న్నారు. కొత్త జిల్లాగా పల్నాడు ఏ ర్పాటైన సందర్భంగా 2022లో రాజీవ్ స్వగృహ భవనాలను ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించారు. వసతుల కోసం నిధుల విడుదల చే యాలని నాటి ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలను బుట్టదాఖలు చేశారు. దీంతో జిల్లా అధికారుల కార్యాలయాలను అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. రాజీవ్ స్వగృహ భవనాలను వినియోగంలోకి తీసుకురావడంలో నిర్లక్ష్యం తాండవిస్తోంది. కలెక్టర్ల సదస్సులో అప్పటి కలెక్టర్ పి.అరుణ్‌బాబు సదరు భవనాల అంశాన్ని ప్రస్తావించారు. వీటి వినియోగంపై స్పష్టత ఇవ్వాలని అయన ప్రభుత్వాన్ని కోరారు.


నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లు


మధ్య తరగతి కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేర్చే లక్ష్యంతో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ స్వగృహ పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఈ పథకం కింద 2009లో ప్రస్తుత కలెక్టరేట్‌కు సమీపంలోని లింగంగుంట్ల కాలనీలో నీటి పారుదల శాఖ స్థలంలో బహుళ అంతస్థుల భవనాలను నిర్మించింది. ఐదు ఎకరాల్లో మూడు బ్లాక్‌లలో ఏడు ఫ్లోర్లతో అపార్ట్‌మెంట్లు నిర్మించారు. ఇందుకు ప్రభుత్వం రూ.25 కోట్లు ఖర్చు చేసింది. ఈ భవనాలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. మొత్తం 252 ఫ్లాట్లు నిర్మించారు. వీటిలో 168 డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లు, 84 సింగిల్ బెడ్ రూమ్ ఫ్లాట్లు ఉన్నాయి. డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ ధరను రూ.11.60 లక్షలుగా, సింగిల్ బెడ్ రూమ్ ఫ్లాట్ రూ.7.90 లక్షలుగా కార్పొరేషన్ ధర నిర్ణయించింది. ఈ అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్‌లు కొనుగోలు చేసేందుకు పట్టణ వాసులు ఆసక్తి కనబరచలేదు. దీంతో భవనాలు నిరుపయోగంగా మారాయి.

కార్యాలయాలకు భవనాలు కేటాయించి..

పల్నాడు జిల్లా ఏర్పాటైన సమయంలో రాజీవ్ స్వగృహ భవనాల్లోని ఫ్లాట్లను 37 జిల్లా కార్యాలయాలకు కేటాయించారు. ఈ మేరకు అధికారులు కార్యాలయాల బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. కార్యాలయాలకు మౌలిక వసతులు కల్పించేందుకు రూ.2.70 కోట్ల అంచనాతో కలెక్టర్ ప్రతిపా దనలు పంపారు. నిధులు విడుదల చేయకపోవడంతో ఈ భవనాల వినియోగాన్ని విరమించుకు న్నారు. కార్యాలయాలను అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న కలెక్టరేట్‌కు పక్కనే స్వ గృహ భవనాలను ఉన్నాయి. భవనాలకు మౌలిక వసతులు కల్పిస్తే పోలీసు శాఖతో పాటు అన్ని శాఖల జిల్లా కార్యాలయాలను ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

ఉధృతంగా కృష్ణమ్మ


- నీట మునిగిన పంట పొలాలు
- తీరానికి చేరిన మత్స్యకారుల పడవలు
- సాగర్‌లో 26 క్రస్ట్‌గేట్ల నుంచి నీటి విడుదల
- రెడ్‌అలర్ట్ ప్రకటించిన పులిచింతల ప్రాజెక్టు అధికారులు


అమరావతి : ధ్యానబుద్ధ ఘాట్ వద్ద కృష్ణమ్మ ఉగ్రరూపం

అచ్చంపేట, అమరావతి, విజయపురిసౌత్, దాచేపల్లి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): నదీ పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు.. మూసీ నది ప్రవాహంతో.. కృష్ణమ్మ ఉధృతంగా ప్రవహిస్తోంది. ఆదివారం కృష్ణానది ఉగ్రరూపం దాల్చింది. తీరంలోని లోతట్టు ప్రాంతాలు వరద ఉధృతికి నీట మునిగిపోయాయి. తీరంలోని మత్స్యకారుల పడవలు ఒడ్డుకు చేరాయి. ప్రయాణికులను చేరవేసే పడవలు గ్రామాల్లో ఎక్కడికక్కడ నిలిచి పోయాయి. సాగర్ నుంచి దిగువన అమరావతి వరకు తీరంలోని పంట పొలాల్లోకి నీరు చేరింది. పంటలు మునిగిపోయాయి. జడపల్లి మోటు తండా వద్ద ఇటీవల వేసిన మిరప పొలాలు కూడా కృష్ణా నది వరదకు నీట మునిగాయి. తాడు వాయి వద్ద సుమారు 80 ఎకరాల పత్తి పైరు నీట మునిగింది. అమరావతి వద్ద వరద నీరు నది అంచులను దాటింది. మూడు కి.మీ వెడల్పుతో నది పరవళ్లు తొక్కుతూ దిగువకు ప్రవహిస్తుంది. నదిలో వరద ప్రవాహం పెరగడంతో పలు ప్రాంతాల్లోని వాగుల్లో నీరు ఎదురు తన్నింది. ఎగువ నుంచి వస్తున్న వరద కారణంగా తీరంలోని గ్రామాల వెంబడి అధికారులు అప్రమత్తమయ్యారు. నదిలోకి ఆ పరిసరాల్లో ఎవరూ వెళ్లకుండా ఎక్కడికక్కడ భద్రతా చర్యలు తీసుకున్నారు.

నిలిచిన రాకపోకలు..

కృష్ణానదిలో వరద ప్రవాహ మట్టం పెరగడంతో పలు ప్రాంతాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. పులిచింతల ప్రాజెక్టు వద్దకు వెళ్లేందుకు జడపల్లి, కంచుబోడు తండాల మధ్య ఉన్న కొండకోయ వాగుకు వరద నీరు పోటెత్తింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రాజెక్టు వద్దకు వెళ్లేందుకు కూడా అవకాశం లేకుండా పోయింది. తాడువాయి వద్ద ఉన్న అడ్డవాగులో నదీ జలాలు ఆనుకుని ప్రవహిస్తున్నాయి. ఈ బ్రిడ్జి కూడా నీట మునిగే అవకాశం ఉంది. పెద మద్దూరు వద్ద చప్టాపైకి నీరు చేరడంతో విజయవాడ వెళ్లే వాహనాల రాకపోకలు నిలిపి వేశారు.


సాగర్‌లో 26 క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

ముంచెత్తిన మూసీ

తెలంగాణ నుంచి ఉధృతంగా ప్రవహిస్తోన్న మూసీ నది కృష్ణానదిలో కలవడంతో కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతూ ప్రవహిస్తోంది. శనివారం అర్ధరాత్రి కృష్ణా నదిలోకి మూసీ నుంచి నీరు చేరింది. దీంతో ఒక్కసారిగా నది నీటి మట్టం ఒక్కసారిగా రెట్టింపు అయింది. దీంతో దాచేపల్లి మండల పరిధిలోని రామాపురం పల్లెకారుల ఇళ్లలోకి నీరు చేరింది. అధికారులు అప్రమత్తం కావ డంతో ఆస్థి, ప్రాణ నష్టం సంభవిం చలేదు. 50 పల్లెకారుల కుటుంబా లను గ్రామంలోని ఉ న్నత పాఠశాలకు తరలించారు. ఆర్డీవో మురళీ కృష్ణ పల్లెకారులతో ఆదివారం మాట్లాడారు. ఇబ్బంది లేకుండా సహాయ చర్యలు చేపట్టాలని డీటీ బ్రహ్మయ్య, వీఆర్వో నాగేశ్వరరావులను ఆర్డీవో ఆదేశించారు.

5,88,743 క్యూసెక్కుల విడుదల

శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు వరద నీరు పోటెత్తుతోంది. దీంతో అధికారులు ఆదివారం 26 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. కుడి కాల్వ ద్వారా 8529, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,130, 24 క్రస్ట్‌గేట్లను 15 అడుగులు, 2 క్రస్ట్‌గేట్లను 20 అడుగులు మేర ఎత్తి 5,45,884, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1200, మొత్తం ఔట్‌ఫ్లో 5,88,743 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి సాగర్‌కు 5,88,743 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ఆరు లక్షల ఎనిమిది వేల క్యూసెక్కు లు నీరు పులిచింతలకు వస్తుండటంతో ప్రాజెక్టు అధికారులు రెడ్ అలర్ట్ ప్రకటించారు.


దాచేపల్లి మండలం రామాపురంలో వరద నీటితో నీట మునిగిన పల్లెకారుల కాలనీని పరిశీలిస్తున్న ఆర్డీవో మురళీకృష్ణ


అచ్చంపేట : కంచుబోడు, జడపల్లి తండాల మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న కొండకోయ వాగు

శిల్పారామాలకు జీవం పోసిన సీఎం చంద్రబాబు

● చైర్‌పర్సన్ మంజులారెడ్డి



సర్టిఫికెట్లను ప్రదానం చేసిన మంజులారెడ్డి

రెంటచింతల, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన శిల్పారామాలకు జీవం పోసిన వ్యక్తి సీఎం నారా చంద్రబాబునాయుడని శిల్పారామం చైర్‌పర్సన్ చేరెడ్డి మంజులారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి రెంటాల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు గుంటూరు శిల్పారామంలో శాస్త్రీయ, జానపద నృత్య కళా ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా మంజులారెడ్డి మాట్లాడుతూ.. గత పాలనలో రూ.6 లక్షలు ఉన్న ఆదాయం నేడు రూ.2 కోట్లకు చేరుకోవడంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలే కారణమన్నారు. గుంటూరులో రూ.65 లక్షలతో బోటింగ్ ఏర్పాటు చేయడానికి టెండర్లను పూర్తి చేశామని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. హైస్కూల్ హెచ్‌ఎం నాగభారతిని ఘనంగా సత్కరించి, చిన్నారులకు మెరిట్ సర్టిఫికెట్లను చైర్‌పర్సన్ ప్రదానం చేశారు.

నన్నపనేని పెరటిలో జంబో అరటి గెల



పెరటిలోని అరటితో నన్నపనేని

తెనాలి అర్బన్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మహిళ కమిషన్ మాజీ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి పెరటిలో జంబో అరటి గెల కాసింది. నాందేడు రకం అరటిని పెంచుతున్నామని దీనికి 16కు పైగా హస్తాలు ఏర్పడి 240 కాయలు కాశాయని ఆమె తెలిపారు. పెరటిలో వివిధ రకాల మొక్కలు పెంచుతూ వాటి సంరక్షణలో ప్రతిరోజు నన్నపనేని నిమగ్నమవుతున్నారు.

దసరాకు ఆరు ప్రత్యేక రైళ్లు

గుంటూరు, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): దసరా పండగ రద్దీ దృష్ట్యా గుంటూరు మీదగా దూర ప్రాంతాలకు ఆరు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఎ.శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నంబరు. 07066 తిరుపతి - గువహటి రైలు ఆదివారం రాత్రి బయలుదేరింది. ఈ రైలు సోమవారం మధ్యాహ్నం 3.20కి గుంటూరు చేరుకుంటుంది. 07071 సికింద్రాబాద్ - అగర్తల అక్టోబరు 1న బుధవారం బయలుదేరుతుంది. 07073 గుంటూరు - రంగాపార నార్త్ వచ్చే బుధవారం బయలుదేరుతుంది. 07074 గుంటూరు - న్యూ జలపాయిగురి స్పెషల్ అక్టోబరు 2న గురువారం బయలు దేరుతుంది. అన్ని రైళ్లలో జనరల్, స్లీపర్, సెకండ్ ఏసీ బోగీలుంటాయి.

జగనన్న కాలనీ పేరుతో పేదలను ముంచిన 'బొల్లా'

● ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



మాట్లాడుతున్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి) కార్యకర్తలను కాపాడుకోవడానికే డిజిటల్ బుక్ ప్రారంభించామంటున్న వైసీపీ.. నారా లోకేశ్ రెడ్ బుక్‌ను చూసి దానిని తేవడం పులిని చూసి నక్క వాత పెట్టుకున్న సామెతగా ఉందని.. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఎద్దేవ చేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేసిన అసత్య ఆరోపణలను ఖండించారు. జాలపాలెం అంశంలో వైసీపీ ప్రభుత్వంలోనే కోర్టుకు వెళ్లారని.. నేడు కూటమి ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వినుకొండ పరిస్థితుల దృష్ట్యా ఎన్‌ఎస్‌పీ స్థలం ఇస్తే ఏమి చేశారని నిలదీశారు. కొండపై దేవాలయం, ఘాట్ రోడ్డు నిర్మించలేక పోయారని మండిపడ్డారు. ఇనిమెళ్ళలో శ్మశాన భూమి ఆక్రమించారన్న ఆరోపణలను కొట్టిపడేశారు. గతంలో పదవిని అడ్డు పెట్టుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసింది బొల్లా కాదా అని నిలదీశారు. మాజీ ముఖ్యమంత్రుల నుంచి తమ కంపెనీ ఎన్నో అవార్డులు పొందిందని పేర్కొన్నారు. నాణ్యత ఉండబట్టే తమ కంపెని రైతుల మన్ననలు పొందుతోందన్నారు. బొల్లా చౌకబారు చద్ది విమర్శలు ప్రజలు నమ్మరని జీవీ స్పష్టం చేశారు. జగనన్న కాలనీ పేరుతో పేదలను మోసం చేసిన చరిత్ర నీదంటూ.. బొల్లాపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లిఖార్జున, నాగశ్రీను, బీసీ నాయకులు గోవిందరాజు పాల్గొన్నారు.

ఆలోచింపజేస్తున్న నాటక ప్రదర్శనలు



కస్తూరి తిలకం నాటకంలోని సన్నివేశం

తెనాలి అర్బన్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ప్రదర్శిస్తున్న నాటిక, నాటకాలు ప్రేక్షకులను ఆలోచింపజేస్తున్నాయి. కళల కాణాచి, ఆర్‌ఎస్‌ఆర్ గ్రీన్ వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటకోత్సవాల్లో ఆదివారం రెండు పద్య నాటకాలు, సాంఘిక నాటకం, నాటికను ప్రదర్శించారు. బిల్వమంగళుడు, చింతామణి మధ్య సన్నివేశాలను కళాకారులు కస్తూరి తిలకంలో ప్రదర్శించారు. ఈ నాటకాన్ని శారద ప్రసన్న రచించగా, సుబ్బరాజు దర్శకత్వం వహించారు. మదిర చందాల కేశవరాజు కళాపరిషత్ కళాకారులు అద్భుత ప్రదర్శన ఇచ్చారు. మిర్యాలగూడ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు ప్రదర్శించిన బ్రహ్మరథం నాటకాన్ని శివ సుబ్రహ్మణ్యం రచించగా రామచంద్రరావు దర్శకత్వం వహించారు. హైదరాబాద్ కళాంజలి కళాకారులు ప్రదర్శించిన సాంఘిక నాటకం యాగం శ్రీశైలంమూర్తి రచించగా రాధాకృష్ణమూర్తి దర్శకత్వం వహించారు. విజయవాడ హర్ష క్రియేషన్స్ కళాకారులు భువి కోరని భ్రమణం సాంఘిక నాటకం ప్రదర్శించారు. పి.వెంకటేశ్వరరావు నాటకీకరణ చేయగా, కత్తి శ్యాంప్రసాద్ దర్శకత్వం వహించారు. సోమవారం నాలుగు నాటికలు ప్రదర్శించనున్నారు. కళల కాణాచి అధ్యక్షుడు, సినీ రచయిత బుర్రా సాయిమాధవ్, ప్రధాన కార్యదర్శి గోపరాజు విజయ్, చెరుకుమల్లి సింగారావు, దేవరపల్లి భవానీ, హకీంజాని, అయినాల మల్లేశ్వరరావు, కనపర్తి మధుకర్ తదితరులు పర్యవేక్షించారు.

చదరంగంలో ప్రతి క్షణం విలువైనదే!

ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి



మాట్లాడుతున్న కోనేరు హంపి

గుంటూరు (విద్య) సెప్టెంబరు28 (ఆంధ్రజ్యోతి): చదరంగంలో ప్రతి క్షణం విలువైనదేనని ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత కోనేరు హంపి అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం కోనేరు హంపి మాట్లాడుతూ చెస్ క్రీడాకారులందరికీ ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ ఒక గొప్ప వేదికని పేర్కొన్నారు. దేశం నలుమూలల నుంచి వచ్చే క్రీడాకారులతో ఆడే అవకాశం.. అనుభవాన్ని పెంపొందించుకునేందుకు దోహదం చేస్తుందన్నారు. ఆటలో కొన్నిసార్లు ఆటంకాలు, వైఫల్యాలు ఎదురైనా వాటిని అధిగమించే ధైర్యం చాలా ముఖ్యమన్నారు. పాజిటివ్‌గా ఆలోచిస్తూ, ఎప్పటికీ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ముందుకు సాగాలన్నారు. నెరవేర్చాం అనుకోవడం కంటే ఇంకా నేర్చుకోవాలి అనే తపన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా చెస్ ఫెడరేషన్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ ఏకే వర్మ, విజ్ఞాన్ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు చాంబర్ ఆఫ్ కామర్స్.. కార్యవర్గ ఎన్నికలు

గుంటూరు, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): జిల్లాలో వ్యాపారవర్గాలకు ప్రతిష్టాత్మకమైన ది ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గం ఎన్నికలకు రంగం సిద్ధమైంది. జిన్నా టవర్ సెంటర్‌లోని చాంబర్ భవనంలో నిర్వహణ ఏర్పాట్లు చేశారు. చాంబర్ శాశ్వత గౌరవాధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు, అధ్యక్షుడు యేల్చూరి వెంకటేశ్వర్లు నేతృత్వంలో సోమవారం ఉదయం సర్వసభ్య సమావేశం నిర్వహించిన అనంతరం ఎన్నికలు ప్రారంభం కానున్నట్లు ఆతుకూరి తెలిపారు. యేల్చూరి ప్యానల్‌ను గెలిపించుకునేందుకు.. ఆతుకూరి ఆంజనేయులు పట్టుదలతో ఉన్నారు. ఆయన స్వయంగా తెనాలి, బాపట్ల, పల్నాడు ప్రాంతాల్లో పర్యటిస్తూ విస్తృత ప్రచారం చేశారు. బాలకృష్ణ ప్యానల్ సభ్యులు కూడా ప్రచారం చేసుకుంటున్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలు జరగనున్నాయి. అనంతరం బ్యాలెట్ బాక్స్‌లో పోలైన ఓట్లను అప్పటికప్పుడు లెక్కించి ఫలితాలను ప్రకటించనున్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ అర్ధరాత్రి వరకు కొనసాగనుంది. గతేడాది జరిగిన ఎన్నికల ఫలితాలను అర్ధరాత్రి దాటిన తర్వాత మూడు గంటలకు ప్రకటించారు.

రాజధానిలో.. ఠీవీగా ఎన్టీఆర్

(5వ పేజీ తరువాయి)

నిర్మించిన స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ప్రాజెక్టు కు సంబంధించిన అంశాలను ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలో ఇప్పటికే మంత్రి నారాయణ, సీఆర్‌డీఏ కమిషనరు కన్నబాబు, ఏడీసీఎల్ సీఎండీ లక్ష్మీపార్థసారధితోపాటు అధికారుల బృందం ఓమారు ఏక్తానగర్‌ను సందర్శించి వచ్చింది.

ప్రాజెక్టులో ప్రధానాంశాలివే

ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్న బేస్‌లో ఎన్టీఆర్ మెమోరియల్ హాలు, మ్యూజియం, ఎన్టీఆర్ జీవిత చరిత్రను తెలియజేసే కళాకృతులు, మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్‌లను నిర్మించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. ఇందుకోసం బేస్ పీఠభవనాన్ని జీ+3గా నిర్మించనున్నారు. కొండ శిఖరంపై క్యాంటీన్, ప్రత్యేకాకర్షణగా ఫ్యూనిక్యులర్ రైల్వే, కొండపైన పార్కింగ్ ఏరియా, టిక్కెట్ కౌంటర్, కొండపైకి ఘాట్‌రోడ్డు, సర్వీసు భవనాలు, ఉద్యానవనాలు, ఫ్యాబ్రిక్ కప్ నిర్మాణాలతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనున్నది. కొండ దిగువన 450 ఎకరాల సరస్సును యాత్రికులను ఆకట్టుకునేలా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఇందులో జెట్టీ బోటింగ్ ఉంటుంది. చుట్టూ వాటర్ ఫ్రంట్‌గా ఉండే కొండ దిగువన స్టార్ హోటల్, షాపింగ్ సెంటర్లు, రిసార్టులను ఏర్పాటుచేయనున్నారు. ఎన్టీఆర్ విగ్రహం లోపల లిఫ్టులు ఏర్పాటు చేస్తారు. ఈ ప్రాజెక్టు ఇంచుమించు 170 ఎకరాల్లో ఆవిష్కృతం కానుంది. ఎన్టీఆర్ విగ్రహంతో పాటుగా అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు విగ్రహాలను కూడా ఏర్పాటుచేసే అంశాలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	125, 134 145
చికెన్ విత్ స్కిన్(కిలో)	236.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	246.00

బీసీ బిడ్డను ఆదుకోవడం తప్పా?

● వైసీపీ తీరుపై కనపర్తి ఆగ్రహం



గుంటూరు, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): వైసీపీ నేతల హత్యాకాండలో బలైన బీసీ నేత బిడ్డను ఆదుకోవడం తప్పెలా అవుతుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పల్నాడు ప్రజల కోరికపై నరహంతకుడు, అరాచకవాదైన పిన్నెల్లి సుందరరామిరెడ్డిని మావోయిస్టులు హతమార్చే ఆయన కుమారుడికి ఏసీటీవో ఉద్యోగం ఇచ్చిన ఆనాటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చేసింది ఒప్పయితే, నేడు వైసీపీ గూండాలు పట్టపగలు అతికిరాతకంగా ఓ బీసీ నాయకుడి గొంతు కోస్తే.. అతడి కుమారుడికి ఉద్యోగం ఇవ్వడం తప్పెలా అవుతుందని వైసీపీ నేతలను ప్రశ్నించారు. పల్నాడు జిల్లాలో హత్యకు గురైన తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం కల్పించే బిల్లును మండలిలో వైసీపీ సభ్యులు అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. 'బడుగు, బలహీన వర్గాల వారిని వేధించి చంపిన కుటుంబానికి మాత్రం అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ ఉద్యోగం ఇవ్వొచ్చుకానీ, హత్య చేయబడ్డ బీసీ బిడ్డకు మాత్రం జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం కూడా ఇవ్వకూడదా?' అని ప్రశ్నించారు. వైసీపీ ఎమ్మెల్సీ ఏసురత్నం ఇది మంచి ప్రతిపాదన అని చెపుతున్నా వినకుండా, ఆయన్ను కూడా బొత్స సత్యనారాయణ 'ఏయ్' అంటూ సభలో బెదిరించడమేమిటని మండిపడ్డారు.

అమరేశ్వరుని సన్నిధిలో పల్లా



పల్లా దంపతులకు స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న ఈఓ రేఖ

అమరావతి, సెప్టెంబరు 28: అమరావతిలోని అమరేశ్వరస్వామి ఆలయాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదివారం ఉదయం కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయఅధికారులు, అర్చకులు శ్రీనివాసరావు దంపతులకు స్వాగతం పలికి ఆయన పేరు మీద స్వామివార్లకు పూజలు నిర్వహించారు. వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈఓ రేఖ ఉన్నారు.


వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురి మృతి



ప్రమాద స్థలాల్లో ఆనందబాబు, ఆదినారాయణ మృతదేహాలు

దుర్గి, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందిన ఘటన దుర్గి మండల పరిధిలో చోటుచేసుకుంది. కంచరగుంటకు చెందిన రాయపాటి ఆనందబాబు (14) బైకుపై దుర్గి వచ్చి తిరిగి వెళ్తుండగా.. హాలియాకు వెళ్తున్న ట్రాక్టర్‌తో ఢీకొన్నాడు. ఈ ఘటనలో ఆనందబాబు అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ప్రమాదంలో.. గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం సిరిపురానికి చెందిన కొమరగిరి ఆదినారాయణ (36) మండలంలోని ఆత్మకూరు వద్ద గల ఓ నర్సరీలో పనిచేస్తున్నాడు. కూరగాయల కోసం బైకుపై కొడుకు శ్రీనివాసరావుతో కలిసి దుర్గి వస్తుండగా మార్కెట్‌యార్డు సమీపంలో గుర్తు తెలియని వాహనం వరిని ఢీకొంది. ఆదినారాయణ అక్కడికక్కడే మృతిచెందాడు. శ్రీనివాసరావుకు తీవ్ర గాయాలు కావడంతో మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆనందబాబు, ఆదినారాయణ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దుర్గి ఎస్‌ఐ సుధీర్‌కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

క్రాస్ చేస్తూ ఆటోకి లారీ తగిలి..



ప్రమాదంలో దెబ్బతిన్న ఆటో

ఫిరంగిపురం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండంలోని మేరికపూడి గ్రామానికి చెందిన రమావత్ కృష్ణనాయక్ (69) ఆటలో ప్రయాణిస్తుండగా.. లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు ఆదివారం తెలిపారు. కృష్ణనాయక్, మరో నలుగురు ఆటోలో మండలంలోని అమీనాబాద్ గ్రామంలో జరుగుతున్న అమ్మవారి నవరాత్రులకు వెళ్లి హరికథ చెప్పి తిరిగి వస్తున్నారు. ఫిరంగిపురం సమీపంలో శనివారం రాత్రి లారీని క్రాస్ చేస్తుండగా లారీ అతి వేగంగా, నిర్లక్ష్యంగా వస్తూ ఆటోకు తగిలింది. దీంతో ఆటో బోల్తా పడి కృష్ణ నాయక్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో నలుగురికి గాయాలయ్యాయి. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

చికిత్స పొందుతూ.. కౌలురైతు మృతి



అప్పారావు (ఫైల్ ఫోటో)

వట్టి చెరుకూరు, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): రుణ భారం అధికమై.. పంట చేతికొచ్చే మార్గం లేక మనస్తాపంతో పురుగు మందు తాగిన కౌలు రైతు చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు జామున మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. మండలంలోని కొర్నెపాడు గ్రామానికి చెందిన మన్నవ వెంకట అప్పారావు(42) మూడేళ్లుగా సొంత పొలం రెండు ఎకరాలతో పాటు 25 ఎకరాల వరకు కౌలుకు పొలం తీసుకుని పత్తి, మిర్చి పంటలు సాగు చేస్తున్నాడు. రెండేళ్లుగా సరైన దిగుబడి, ధరలు లభించక అప్పుల భారం పెరిగి పోయింది. ఈ ఏడాది 20 ఎకరాల వరకు పత్తి పంట సాగు చేశాడు. ఇటీవల వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీటితో పత్తి మొక్కల ఎదుగుదల లేకుండా పోయింది. అప్పులు రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఉండటం... పత్తి పైరు చేతికి అందే పరిస్థితి లేదనే మనస్తాపంతో.. ఈ నెల 23న వెంకట అప్పారావు పురుగు మందు తాగాడు. అతను అపస్మారక స్థితిలో ఉండటాన్ని గమనించి కుటుంబ సభ్యులు, స్నేహితులు గుంటూరులోని ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం విజయవాడలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృత దేహానికి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య కాంచన, ఇద్దరు కుమారులు ఉన్నారు.

16 ఏళ్లకు టెయిల్‌పాండ్‌కు భారీ వరద

రెంటచింతల,సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు ఆదివారం భారీగా వరద నీరు వస్తుండడంతో 20 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 16 గేట్లను 7 మీటర్లు, 2 గేట్లను 4.5 మీటర్ల మేర ఎత్తి పులిచింతలకు 5,88,988 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఎస్‌ఈ కె.వెంకటరమణ తెలిపారు. సాగర్ నుంచి 5,79,015 క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు. రిజర్వాయర్‌లో 72.79 మీటర్ల మేర నీరుండగా ఇది 5.375 టీఎంసీలకు సమానం. విద్యుదుత్పత్తిని నిలిపి వేసినట్లు తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఉన్న సమయంలో 2009 సెప్టెంబరు 2 తర్వాత ఇంత భారీ స్థాయిలో నీరు రావడం ఇదే ప్రథమమని పేర్కొన్నారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో ఆదివారం 37.99 టీఎంసీల నీటి నిల్వ ఉన్నాయి. ఎగువ నుంచి 6,52,520 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ఐదు గేట్లను నాలుగు అడుగులు, 13 గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి 6,08,816, లీకుల ద్వారా 400, మొత్తం 6,09,216 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

పంట పొలాలను పరిశీలించిన జగ్గారావు

దాచేపల్లి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : వరద తాకిడికి గురైన పత్తి, మిరప పంట పొలాలను పల్నాడు జిల్లా వ్యవసాయశాఖ అధికారి జగ్గారావు పరిశీలించారు. ఆదివారం రామాపురం గ్రామంలో రైతులతో కలసి పంటలను పరిశీలించారు. పంట నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఏవో వెంకటేష్, గ్రామ సహాయకులు కే కవిత, టీ వాణి, వ్యవసాయ విస్తరణ అధికారి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో షిర్డీ సాయిబాబా జయంతి వేడుకలు

తాడేపల్లి?, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి) స్థానిక సత్యసాయి పర్తిసాయి కపోతేశ్వర ధ్యానమందిరంలో షిర్డీసాయిబాబా జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఉదయం కాకడ హారతి, పవిత్ర కృష్ణాజలాలతో పుణ్యస్నానం, ప్రత్యేక అలంకారం చేశారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షుడు చేకూరి జాజిబాబు దంపతులతో పాటు సాయిభక్తులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఆర్థిక భద్రత

రెంటచింతల, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఆర్థిక భద్రత పెరుగుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు సీహెచ్ అబ్బిరెడ్డి అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ షాపింగ్ మాల్స్ సహా కిరాణా దుకాణాల్లో కూడా ధరలు అదుపులోకి రావడానికి కూటమి ప్రభుత్వం చేసిన కృషి ఫలించిందన్నారు. దేశంలో జీఎస్టీ తగ్గించి కేంద్ర ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరిగి ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్నారు.సామాన్యమధ్య తరగతికి అవసరమైన వైద్య సేవలకు సంబంధించిన బీమా పాలసీలపై కూడా పన్ను భారం తగ్గిందన్నారు. ఈ సమావేశంలో సుమంత్‌రెడ్డి, బి.రామకృష్ణ, శౌర్రెడ్డి, రాయపరెడ్డి, మందలపు హనిమిరెడ్డి, డీసీ చైర్మన్ పోట్ల నరశింహారావు, సొసైటీ చైర్మన్లు తుమ్మా జోజిరెడ్డి, అల్లం నాగలక్ష్మి, టి.కోటేశ్వరరావు తదితరులున్నారు.



నరసింగపాడులో గంగా అన్నపూర్ణా సమేత మరకత లింగ చంద్రమౌళేశ్వర స్వామి దేవాలయాన్ని నకరికల్లు ఎస్ఐ కే సతీష్ ఆదివారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్ఐ సతీష్‌కు ఆలయ అర్చకులు తిరువీధుల శ్రీనివాసరావు స్వామి, అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త పమిడిమర్రి శ్రీనివాస శర్మ నిర్వహించారు. **(నకరికల్లు)**

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

కారంపూడి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన కారంపూడిలో ఆదివారం జరిగింది. కారంపూడికి చెందిన చెరుకూరి వెంకట కోటయ్య (40) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఆదివారం స్థానిక ఇందిరాగాంధీ బొమ్మ సెంటర్లో ఓ ఇంటి వద్ద చెట్టు కొమ్మ కొడుతుండగా చెట్టు కొమ్మ 33కేవీ విద్యుత్ వైరుకు తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురై వెంకటకోటయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

100 మందికి క్యాన్సర్ నివారణ టీకా

● హెచ్‌పీవీ శిబిరం ప్రారంభం



హెచ్‌పీవీ శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ సుబ్బారావు, డాక్టర్ నాగమల్లికార్జునరావు

పిడుగురాళ్ల, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఆయు ఫౌండేషన్, పిడుగురాళ్ల వున్నం హాస్పటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జానపాడు సచివాలయంలో ఆదివారం గర్భాశయ క్యాన్సర్ ముందస్తు నివారణకు రెండో దశ వ్యాక్సిన్ వైద్యశిబిరం నిర్వహించారు. మున్సి పల్ చైర్మన్ కేవీ సుబ్బారావు శిబిరాన్ని ప్రారంభించారు. వున్నం హాస్పటల్ అధినేత డాక్టర్ వున్నం నాగమలికార్జునరావు, వున్నం దీపిక, అంకుర హాస్పటల్, ఆయు ఫౌండేషన్ చైర్మన్ వున్నం కృష్ణప్రసాద్‌లు మాట్లాడుతూ ప్రతి ఏడాది క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరుగుతుందని, దాని నివారణకు ముందస్తుగా టీకా వేయడం వల్ల రాకుండా నిరోధించే అవకాశం ఉందన్నారు. ప్రతి వ్యక్తి 40 సంవత్సరాలు దాటిన తరువాత క్యాన్సర్ పరీక్షను చేయించుకోవడం ద్వారా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడంతో క్యాన్సర్ బారిన పడ కుండా ఉండొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తురకా వీరస్వామి, వడ్డవల్లి సర్వేశ్వరరావు, సాంబశివరావు, పిల్లి చెన్నారావు, తెలుగురైతు మండల అధ్యక్షుడు వున్నం శ్రీను, ఆళ్ల శ్రీను, సొసైటీ మాజీ అధ్యక్షుడు వున్నం శ్రీను, కామిశెట్టి రమేష్, వడ్లమూడి వెంకయ్య, అమీర్‌అలీ, జొన్నలగడ్డ శ్రీను, కొంకా రాధ, ముప్పాళ్ల సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



మహాచండీ అలంకరణలో పిడుగురాళ్ల కనకదుర్గ అమ్మవారు



చండిక అవతారంలో దాచేపల్లి శ్రీవీర్లంకమ్మ అమ్మవారు



బెల్లంకొండలో మహాలక్ష్మీదేవికి ప్రసన్న చండిక అలంకరణ

వైభవంగా శరన్నవరాత్రులు

● పలు అలంకారాల్లో అమ్మవారు
● ఆలయాల్లో ప్రత్యేకపూజలు

పిడుగురాళ్ల, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకొని పట్టణంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. వాసవీ అమ్మవారి దేవాలయంలో మహాచండీగా, కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కృష్ణావతారంలో, కనకదుర్గ అమ్మవారి ఆలయంలో మహాచండీగా, గంగమ్మతల్లి దేవాలయంలో శ్రీమహాచండీగా అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. బొడ్రాయి వద్ద మహాలక్ష్మమ్మ వారికి వందలాది మంది మహిళలు, భక్తులు కుంకుమ పూజలు నిర్వహించారు. నాగులగుడి దేవాలయం వద్ద సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రత్యేక పూజలతో పాటు కావడి ఉత్సవం ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి, నాగులగుడి, వాసవి కన్యకాపర మేశ్వరి అమ్మవారి దేవాలయాల్లో జరుగుతున్న దేవీనవరాత్రులకు హాజరై అమ్మవార్లను దర్శించుకొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే యరపతినేనికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

● దాచేపల్లి: దాచేపల్లిలో శ్రీవీర్లంకమ్మ చండిక అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

● మాచవరం: మండలంలోని చెన్నాయపాలెంలో రేణుకా అమ్మవారిని చండికాదేవిగా అలంకరించి గ్రామ పురోహితులు జానపాటి సీతారామశర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆర్యవైశ్య కల్యాణ మండపంలో వాసవీ అమ్మవారిని ధనలక్ష్మీదేవిగా, చెన్న మల్లేశ్వర స్వామి ఆలయంలో భ్రమరాంబ అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించారు.

● క్రోసూరు : మండలంలోని అనంతవరం కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో దుర్గామాత శాకంబరీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. క్రోసూరులోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కాత్యాయనీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. వ్యాపారవేత్త తొమ్మండ్రు నాగేశ్వరరావు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.



సత్తెనపల్లిలో వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు

● బెల్లంకొండ: శ్రీమహాలక్ష్మిదేవి నిలయంలో అమ్మవారు శ్రీప్రసన్న చండిక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పులుపుల వెంకట ఫణికుమార్ శర్మ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాల సమర్పించారు.

● పెదకూరపాడు: గ్రామల్లోని అమ్మవార్లను వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. బతకమ్మల చుట్టూ ఆటల పాటలతో కూడిన ప్రత్యేక పూజలను నిర్వహించారు.

● నకరికల్లు : చేజర్లలోని గంగా భ్రమరాంబ సమేత కపోతేశ్వర స్వామి దేవాలయంలో అన్నపూర్ణాదేవిగా గంగా భ్రమరాంబ పార్వతి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

● సత్తెనపల్లి : పట్టణంలో కొనసాగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా వడ్డవల్లి బొడ్రాయి సెంటర్లో ఉన్న శ్రీలలితాంబికా దేవి అమ్మవారిని మహాచండి అమ్మ వారిగా అలంకరించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద కూడా అమ్మవారి ఉత్సవాలు బతకమ్మ పూజలు కొనసాగుతున్నాయి.



పిడుగురాళ్ల వాసవీ అమ్మవారి దేవాలయంలో పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

● మాచర్ల రూరల్: మాచర్ల పట్టణంలో శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీశైలపుత్రిగా భక్తులకు దర్శనమిచ్చారు.

● రెంటచింతల: దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా వివిధ ఆలయాల్లో అమ్మవార్లు రోజుకో రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. శ్రీవాసవీ మాత అన్నపూర్ణాదేవిగా, కనకదుర్గమ్మ కాత్యాయనీదేవిగా సత్రశాల భ్రమరాంబ మహాచండీదేవిగా, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ, శ్రీచౌడేశ్వరీ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. జంక్షన్ గుడిలో కోలాటాలు, బతుకమ్మ ఆటలు, సందడిగా నిర్వహిస్తున్నారు.

● దుర్గి : ముటుకూరు రోడ్డులో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ అమ్మవారు మహాచండీదేవిగా దర్శనమిచ్చారు.

● కారంపూడి: శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు భువనేశ్వరిదేవిగా, అంకాళమ్మవారు అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా ఆలయాల్లో భక్తులు కుంకుమ పూజలు నిర్వహించారు.



చెన్నాయపాలెంలో చండికా దేవిగా రేణుకా అమ్మవారు



కారంపూడిలో భువనేశ్వరీదేవిగా శ్రీవాసవీ అమ్మవారు



రెంటచింతలలో అన్నపూర్ణగా దర్శనమిచ్చిన వాసవి మాత



క్రోసూరులో శాకంబరి దేవి అలంకారంలో దుర్గామాత



అన్నపూర్ణాదేవిగా చేజర్ల గంగా భ్రమరాంబ పార్వతీ అమ్మవారు

నాగార్జున కొండపై పర్యాటకుల సందడి

● లాంచీ స్టేషన్ ఆదాయం రూ.1,30,100

విజయపురిసౌత్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండకు ఆదివారం పర్యాటకులు పోటెత్తారు. స్థానిక లాంచీ స్టేషన్ నుంచి నాగార్జున కొండకు శాంతిసిరి, నాగసిరి, అగస్త్యా లాంచీలలో చేరుకున్నారు. కొండపై గల మ్యూజియంలోని బుద్ధుని ప్రతిమలు, రాతి పనిముట్లు, మట్టికుండలు, 9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం సందర్శించారు. అనుపులోకి అశ్వమేధ యజ్ఞశాల, శ్రీచేత్యం, యాంపి థియేటర్, శ్రీరంగనాథ స్వామి ఆలయం వీక్షించారు. ఎత్తిపోతల జలపాతం అందాలను తిలకించారు. లాంచీల ద్వారా రూ. 1,30,100 ఆదాయం పర్యాటక శాఖకు సమకూరినట్లు లాంచీ యూనిట్ అధికారులు తెలిపారు.



సాగర్‌లో సందడి చేస్తున్న పర్యాటకులు

సాగర్‌కు భారీగా పర్యాటకులు

విజయపురిసౌత్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ 26 క్రస్ట్ గేట్ల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తుండడంతో ఆంధ్ర - తెలంగాణ రాష్ట్రాల నుంచి సాగర్‌ను తిలకించేందుకు ఆదివారం పర్యాటకులు భారీగా తరలివచ్చారు. దీంతో సాగర్ నూతన వంతెన, పాత వంతెన, లాంచీ స్టేషన్ వద్ద సందడి వాతావరణం నెలకొంది. సాగర్ ప్రాజెక్ట్ క్రస్ట్‌గేట్ల నుంచి కిందకు వచ్చే వరద ప్రవాహం చూసి పర్యాటకులు తన్మయం చెందారు. చిన్నారులు, యువకులు కేరింతలు కొడుతూ ప్రాజెక్ట్ వద్ద సెల్ఫీలు దిగారు. పర్యాటకులు భారీగా తరలి రావడంతో ఎత్తిపోతల నుంచి సాగర్ ప్రాజెక్ట్ రహదారి వాహనాలతో రద్దీగా మారింది.



లాంచీలో నాగార్జున కొండను సందర్శించి వస్తున్న పర్యాటకులు

విజయ దశమి సందర్భంగా భగవద్గీత ప్రచారం

క్రోసూరు, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విప్పర్ల, ఊటుకూరు గ్రామాల్లో ఆదివారం విజయదశమి పండుగ సందర్భంగా భగవద్గీత ప్రచారాన్ని నిర్వహించారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి, హిందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో భగవద్గీత పుస్తకాలను ఇతర అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలను పంపిణీ చేశారు. భగవద్గీత గొప్పతనాన్ని, అందులోని విశేషా లను ఈ సందర్భంగా వివరించారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి పిడుగురాళ్ళ, చిలకలూరిపేట కమిటీల అధ్యక్షుడు కటికం సైదారావు, యద్దనపూడి వీరాంజనేయులు కార్యక్రమానికి ఆధ్వర్యం వహించారు. రెండు గ్రామాల్లోను ఇంటింటికి తిరిగి భగవద్గీత గొప్పతనాన్ని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కే అరుణ, కార్తీక్, నారాయణమ్మ, అనురాద, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఊటుకూరు గ్రామంలో భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేస్తున్న త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి వారు

ఐదు వందల బ్యాగుల పంపిణీ

సత్తెనపల్లి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : వాసవి సేవా సమితి ప్రారంభించి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా ఆదివారం గాంధీ బొమ్మ సెంటర్‌లో ఆర్యవైశ్య నేతలు ఐదు వందల సంచులను పేద ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొల్లిపర కాశీవిశ్వనాథం, కొప్పురావూరి చిన కనకయ్య, ఆతుకూరి నాగేశ్వరరావు, కూకుట్ల శ్రీనివాసరావు, సత్తెనపల్లి ప్రాంతానికి చెందిన వాసవి సేవా సమితుల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.



వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో బ్యాగ్‌ల పంపిణీ

కుటుంబ కలహాల నేపథ్యంలో దాడి

సత్తెనపల్లి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాల నేపథ్యంలో ముగ్గురు మహిళలపై దాడి చేసి గాయపరిచిన సంఘటన పట్టణంలోని నాగన్నకుంటలో ఆదివారం తెల్లవారు జామున జరిగింది. పట్టనానికి చెందిన ఫాతిమా, అతని భర్త ఇలియాస్ మధ్య కొంత కాలంగా ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఫాతిమా అమమ్మకు ఆరోగ్యం సరిగా లేకుండటంతో నాగన్నకుంటలో ఆమె అమ్మమ్మను ఆటోలో తీసుకొని ఫాతిమా ఆమె తల్లి షంషేన్, అక్క సైదా, పిన్ని మోతాజ్‌లు ఆటోలో ఆస్పత్రికి బయలు దేరగా ఇలియాజ్ అతని బంధువులు మరో నలుగురు కర్రలు, కత్తులతో దాడి చేసి గాయపరచగా మెహతాజ్, సైదా, షంషేన్‌లకు గాయాలయ్యాయని ఫాతిమా పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. గాయాల పాలైన ముగ్గురిని పోలీసులు ఏరియా వైద్యశాలకు తరలించారు. ఫాతిమా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

షిరిడీ సాయి ఆలయంలో పల్లకిసేవ



పిడుగురాళ్ల షిరిడీ సాయి మందిరంలో స్వామివారి పల్లకిసేవలో పాల్గొన్న ఆలయ చైర్మన్ శ్రీరాం వెంకట శ్రీనివాసరావు, పాండురంగారావు తదితరులు

పిడుగురాళ్ల, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని షిరిడీ సాయి మందిరంలో దేవీనవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. అమ్మవారు వివిధ అలంకరణలలో భక్తులకు దర్శనమిస్తున్నారు. స్వామివారికి జరిగిన పల్లకిసేవ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీరాం శ్రీనివాసరావు, పాండురంగారావు, భవనాశి ఆంజనేయులు, భవనాశి నరసింహారావు, కొత్త లింగేశ్వరరావు దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఏడో రోజు ఆదివారం దుర్గాదేవి గాజుల అలంకరణలో సహస్రనామార్చన కార్యక్రమం వైభవంగా జరిగింది. దేవాలయ అర్చకులు వల్లూరి వాసుదేవశర్మ, కారంపూడి కృష్ణకిషోర్ తదితరులు పూజలు నిర్వహించారు.

ఘనంగా జాషువా జయంతి వేడుకలు



అచ్చంపేటలో జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

అచ్చంపేట, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): అచ్చంపేటలోని పంచాయతీ కార్యాలయంలో ఆదివారం గుర్రం జాషువా జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం మాట్లాడుతూ సమాజాన్ని చైతన్య పరచటం కోసం అనేక రచనలు చేశారన్నారు. మూఢ నమ్మకాలపై గళమెత్తిన మహనీయుడని కొనియాడారు. సాంఘిక అసమానతలు తొలగించేందుకు జాషువా అనేక రచన లు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పాటిబండ్ల బాపిరాజు, సందెపోగు గాంధీ, తాడిబోయిన కృష్ణమ్మ, మహేష్, పుసులూరి ఏడుకొండలు, తుడుం ప్రవీణ్, సందెపోగు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

గురజాల పట్టణంలో..

గురజాలటౌన్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వీఎంఏఎస్ క్లబ్ ఆవరణలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి బంకా జయనాన్ ఆధ్వర్యాన మిత్ర మండలి సభ్యులు ఆదివారం గుర్రం జాషువా జయంతిని ఘనంగా నిర్వహించారు. జాషువా కళాపీఠంకు స్థలం కేటాయించి భవన నిర్మాణానికి ప్రభుత్వం తగిన అనుమతులు ఇవ్వడం హర్షణీయమన్నారు. పల్నాడు జిల్లాకు జాషువా పేరును పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గనిపల్లి శ్యామ్, కుక్కమూడి అన్నారావు, చిట్టిమాల ప్రసాద్, ముక్తిపూడి జయవర్ధప్రసాద్, డి.సుబ్బారావు, జాన్ ప్రకాష్, కందుకూరి ప్రసాద్, కలకండ ప్రకాష్, దేగల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



జాషువా జయంతి నిర్వహిస్తున్న మిత్ర మండలి సభ్యులు

● దాచేపల్లి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ కవి గుర్రం జాషువా జయంతితో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీటీడీ పాలక మండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గుర్రం జాషువా అభ్యుదయ వాదని, ఆయన జీవితం పలువురికి ఆదర్శం అన్నారు.

వెంకయ్యచౌదరికి మంత్రి పయ్యావుల పరామర్శ



వెంకయ్యచౌదరిని పరామర్శిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

విజయపురిసౌత్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): టీటీడీ అదనపు ఈవో చిరుమామిళ్ల వెంకయ్య చౌదరిని రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ ఆదివారం పరామర్శించారు. గత బుధవారం వెంకయ్యచౌదరి తండ్రి చలమయ్య అనారోగ్యంతో మృతిచెందారు. మాచర్ల మండలం బెల్లంకొండవారిపాలెం గ్రామంలో వెంకయ్యచౌదరి గృహానికి మంత్రి వెళ్లి చలమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టీడీపీ అభ్యున్నతికి పాటుపడే చలమయ్య అనారోగ్యంతో మృతిచెందడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, డీలర్ వెంకటేశ్వర్లు, హనుమంతరావు, గంటా ధనుంజయరావు, కొల్లూరు వెంకట్రామయ్య, సైదారావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

రేబిస్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

వినుకొండ టౌన్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): రేబిస్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని వినుకొండ ఏరియా పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.శ్రీరాములు తెలిపారు. అంతర్జాతీయ రేబిస్ నివారణ దినం సందర్భంగా వినుకొండ ప్రాంతీయ పశువైద్యశాలలో ఆదివారం పెంపుడు జంతువులకు రేబిస్ టీకాలను వేశారు. కార్యక్రమంలో పశువైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తం..

● వినుకొండటౌన్: స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కార్యదర్శి మరియబాబు తదితరులు పాల్గొన్నారు.

● నరసరావుపేట టౌన్: పట్టణంలో మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఆయన గృహంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పలువురు నాయకులు కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

● బొల్లాపల్లి: బొల్లాపల్లి మండలంలోని ఓవర్ హెడ్ ట్యాంకులు, గ్రౌండ్ లెవల్ సప్లయ్ రిజర్వ్ ట్యాంకులను శుభ్రం చేయనున్నట్టు ఎంపీడీవో మాధురి ఆదివారం తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పీఎస్‌లు పాల్గొని శుభ్రం చేయించాలన్నారు.

● మండలంలోని విశ్వ బ్రాహ్మణులు ఆదివారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

● యడ్లపాడు: దింతెనపాడులోని ఓ పేకాట శిబిరంపై పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. పేకాడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని రూ.5,200 స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివరామకృష్ణ తెలిపారు.

● వినుకొండ: మండలంలోని పెదకంచర్లలోని జడ్పీహైస్కూల్లో 2009-10 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

● నరసరావుపేట లీగల్: పట్టణంలోని రిలయన్స్‌ఫ్రెష్‌లో పనిచేస్తున్న దొనకొండకు చెందిన ఎండ్లూరి చిన్నరాజును మొదటి పట్టణ పోలీస్‌లు అత్యాచారం కేసులో అరెస్టు చేశారు. పెళ్లి చేసుకుంటానని తనపై అత్యాచారం చేశాడని ఒక యువతి ఫిర్యాదు మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చగారిమాండ్ విధించినట్లు సీఐ చరణ్ తెలిపారు.

● రొంపిచర్ల: నరసరావుపేటలోని రోటరీ క్లబ్, శంకర కంటి ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో రొంపిచర్లలోని టీటీడీ కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన కంటి వైద్యశిబిరంలో 300మందికి పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ చక్రారెడ్డి, షేక్ కరీం మొహిద్దీన్ పాల్గొన్నారు.

● నాదెండ్ల: మండలంలోని గణపవరం కొత్త మార్కెట్‌యార్డు సమీపంలో షిరిడీ సాయి బాబా ఆశ్రమంలో ఆదివారం సాయిబాబా జయంతిని నిర్వహించారు. కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు నిర్వహించారు.

● చిలకలూరిపేట:అవినీతి కార్యక్రమాలు చేసి, మతాన్ని అడ్డుపెట్టుకుంటే సహించబోమని జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్ సైదాను టీడీపీ స్థానిక ముస్లిం మైనారిటీ నేతలు ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. మార్కెట్‌యార్డు ఛైర్మన్ షేక్ కరీముల్లా, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పఠాన్ సమద్‌ఖాన్ ప్రకటన చేసినవారిలో ఉన్నారు.

● వినుకొండ టౌన్: నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టు పిల్లలకు శివశక్తి లీలాఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్కాలర్‌షిప్‌ల పంపిణీ చేశారు. ఇంటర్ ఆపై చదువుతున్న50మంది విద్యార్థులకు జీవీ, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నాగశ్రీను స్థానిక టీడీపీ ఆఫీస్‌లో ఒక్కొక్కరికి రూ.10వేలను అందచేశారు.

అమ్మవారికి విశేష పూజలు

బొల్లాపల్లి, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): వెల్లటూరు సంతాన వేణుగోపాలస్వామి, శివాలయం, రేమిడిచర్ల శ్రీగంగాగౌరీశంకర్ దేవాలయాల్లో శ్రీ మహాచండి దేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు సోమవారం దర్శనమిచ్చారు. వెల్లటూరులో మండవ సత్యనారాయణ, మండవ కోటేశ్వరరావు దంపతులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు లాటరీ ద్వారా భక్తులకు బహుమతులను అందజేశారు.


వెల్లటూరు శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న మండల సత్యనారాయణ, మండవ కోటేశ్వరరావు దంపతులు

నవ సమాజ స్థాపనతోనే జాషువాకు అసలైన నివాళి

● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ● ఘనంగా గుర్రం జాషువా జయంతి


జాషువా విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ


నివాళులర్పిస్తున్న బ్రహ్మనాయుడు, వైసీపీ నాయకులు

వినుకొండ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): గుర్రం జాషువా కలలు కన్న, నవ సమాజ స్థాపనతోనే ఆయనకు అసలైన నివాళి అని ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆదివారం మున్సిపల్ ఆఫీసు జాషువా కళాప్రాంగణంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ దేశం గర్వించే కవికోకిల జాషువా వినుకొండ ప్రాంతంవారు కావడం అదృష్టంఅన్నారు. ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. జాషువా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో జాషువా జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలరు షకీల దస్తగిరి, జాన్‌సుందరరావు, లూకా, మూర్తి, రామాంజనేయులు పాల్గొన్నారు.

● పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో గుర్రం జాషువా చిత్రపటానికి వైసీపీ పీఏసీ మెంబరు, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బొల్లా మాట్లాడుతూ కవితలద్వారా సమాజంలో మార్పుకోసం పునాదివేసిన అభ్యుదయవాది జాషువా అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి నాయకులు పాల్గొన్నారు.

● జాషువా జయంతి సందర్భంగా ఆయన సేవలను సీపీఎం నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా నాయకులు హనుమంత రెడ్డితదితరులు పాల్గొన్నారు.

● తెలుగు సాహిత్యంలో కొత్త ఒరవడితో గుర్రం జాషువా వర్ణ వివక్ష, కుల నిర్మూలన, ప్రజా చైతన్యం కోసం అనేక రచనలు చేశారని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. వినుకొండలోని జాషువా ప్రాంగణంలోని ఆయన విగ్రహం వద్ద సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, నూజెండ్ల మండల కార్యదర్శి ఎ.పవన్‌కుమార్, వినుకొండ మండల కార్యదర్శి కె.మల్లికార్జునరావు ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి డి.మరియబాబు పాల్గొన్నారు.

● నరసరావుపేట టౌన్: నరసరావుపేటలోని పల్నాడు రోడ్డు శాఖా గ్రంథాలయంలో గుర్రం జాషువా జయంతి ఘనంగా నిర్వహించారు. శ్రీనాథ సాహితీ పరిషత్, ఆంధ్ర చైతన్య గ్రూప్ ఆధ్వర్యంలో గ్రంథాలయ అధికారి యడ్లపాటి రాధ అధ్యక్షతన గుర్రం జాషువ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పరిషత్ కార్యదర్శి స్వర్ణ చినరామిరెడ్డి, ప్రసాద్, రంజిత్‌కుమార్, బత్తుల మురళి, బాజీ, వీరాంజనేయులు, కృష్ణయ్య, వెంకటరెడ్డి, జిలానీ, జాలయ్య, వీరబ్రహ్మం, వీరబ్రహ్మాచారి, చంద్రపాల్, ఆరోగ్యం చౌదరి, మురళి, ఆర్.వరప్రసాద్, వెంకటరెడ్డి, రామారావు పాల్గొన్నారు. పల్నాడు రోడ్డులో ఉన్న జాషువా విగ్రహానికి ఎంఆర్‌పీఎస్ఎస్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింతిరాల మీరయ్య, ప్రభుదాసు, కోటేశ్వరరావు, పెద్దగురవయ్య, ప్రశాంతి పాల్గొన్నారు. రాష్ట్ర అధికారప్రతినిధి కోట సుబ్బుమాదిగ, పల్నాడు జిల్లా కోకన్వీనర్ నగేష్ జాషువా విగ్రహానికి నివాళులర్పించారు.

● ఈపూరు: ఈపూరులో జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బందెల కన్నయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు ముసలయ్య, స్వరాజ్, పేరయ్య, మార్క్, తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా నరసరావుపేట క్రైస్తవ సమాధుల తోట

● డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి


పారిశుధ్యాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట రూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణంలోని క్రైస్తవ సమాధుల తోటలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని వైసీపీ జిల్లా కా ర్యనిర్వహక అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ఆదివారం ఉదయం సమాధుల తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఆదివారం లోపు సమాధుల తోటలో పారిశుధ్య పనులు చేయకపోతే వైసీపీ తరఫున సొంత నిధులతో శుభ్రం చేస్తామని వైసీపీ పల్నాడు జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. క్రిస్టియన్ పాలెం వెనుక వైపు ఉన్న ఎస్సీ సోదరుల క్రైస్తవ సమాధుల తోటలో పారిశుధ్యం పనులను మున్సిపల్ అధికారులు కానీ ఎమ్మెల్యే గానీ పట్టించుకోవట్లేదని ఆరోపించారు.

వైసీపీ డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ

వినుకొండ టౌన్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): స్థానిక వైసీ పీ కార్యాలయంలో డిజిటల్ బుక్ పోస్టర్‌ను వైసీపీ పీఏసీ మెంబరు, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తల కష్టాలను ఈ డిజిటల్ బుక్‌లో పొందుపరచవచ్చన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

● చిలకలూరిపేట: వైసీపీ కార్యకర్తల కోసం డిజిటల్ బుక్‌యాప్‌ను మాజీ మంత్రి విడదల రజిని చిలకలూరిపేటలోని ఆమె నివాసంలో ఆవిష్కరించారు. పోస్టర్లను ఆమె విడుదల చేశారు రాష్ట్రంలో అన్యాయానికి గురయ్యే కార్యకర్తల కోసం ఈ యాప్‌ను రూపొందించినట్లు చెప్పారు. పోలీసులు, ఇతర పార్టీ నేతలు వేధిస్తే దీనిలో నమోదుచేయవచ్చన్నారు. వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధానికి ప్రజలు సహకరించాలి


గుడ్డ సంచులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ నిషేధం అమలుకు ప్రజల సహకారం అవసరమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. ఆదివారం పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చేదిశగా ప్లాస్టిక్ వస్తువుల నిషేధాన్ని ప్రజలలో ప్రచారం చేసేందుకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అవగాహనర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రధానవీధుల మీదుగాసాగింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు, ˊవి, కృష్ణకుమారి, పోలీస్‌శాఖ, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు. కరపత్రాలను ఆవిష్కరించి గుడ్డసంచులను పంపిణీ చేశారు.

నియోజకవర్గ సమస్యలపై సీఎంకు వినతి

నరసరావుపేట నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని సీఎం చంద్రబాబును ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కోరారు. ఆదివారం శాసనసభ ప్రాంగణంలో వ్యక్తిగత సమావేశంలో సీఎంని కలిసి సమస్యలు వివరించారు.

ప్రత్తిపాటిని కలిసిన నెల్లూరు జాయింట్ కలెక్టర్

చిలకలూరిపేట, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న మొగిలి వెంకటేశ్వర్లు ఆదివారం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును ఇక్కడ ఆయన నివాసంలో కలిశారు. కార్యక్రమంలో ఆర్టీసీ టీఎన్‌టీయూసీ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ సంస్కరణలతో ధరలు తగ్గాయి : మున్సిపల్ ఛైర్మన్ రఫాని

జీఎస్టీ సంస్కరణలతో వస్తువుల ధరలు దిగివస్తున్నాయని చిలకలూరిపేట మునిసిపల్ ఛైర్మన్ షేక్ రఫాని ఆదివారం అన్నారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో జరిగిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ సుజాత, మునిసిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు పాల్గొన్నారు.

అమ్మవారి అలంకారాలు..


నరసరావుపేట శ్రీ శృంగేరి శంకరమఠంలో అన్నపూర్ణ అలంకారం..


వినుకొండలో గాజుల అలంకరణలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు


శ్యావల్యాపురం: గంటవారిపాలెంలో మహాచండీదేవి అలంకరణలో కనకదుర్గమ్మ


రొంపిచర్ల: మహాచండీ అలంకారంలో విప్పర్ల కామాక్షి అమ్మవారు